
అది వేసవి కాలం. అయినా గోల్డు మార్కెట్టంతా శోభనం పెళ్ళి కూతురులా హడావుడిగా వున్నది. వచ్చేవారు వస్తున్నారు. వెళ్ళేవారు వెళ్తున్నారు. ఊర్లో చాలా బంగారం కొట్లున్నా - ఆ మార్కెట్‌కు ప్రత్యేకమైన పేరు వున్నది. క్వాలిటీ బాగుంటుందని, పనితనం గొప్పగా వుంటుందనీ.




అదృష్టం ఎట్లా వుంటుందంటే, ఒకే చోట ఒకే రకం కొట్లు అయిదారు వున్నా ఒకే ఒక కొట్టు చాలా బిజీగా, చాలా కోలాహలంగా గొప్పగా బిజినెస్ చేస్తుంటుంది. మిగతా వాళ్లు కొట్ల వారూ అదే సరుకు తమ వద్ద వున్నా బిజినెస్ చేయలేరు. దానిని అదృష్టమనాలో, తెలివితేటలు అనాలో ఇంకేం అనాలో తెలియదు.

కానీ ఆ మార్కెట్‌లో శివుడికి మాత్రం చాలా పెద్ద పేరుంది అతను ఒక గొప్ప పనివాడని. అతను చేయలేని గోల్డు ఆర్టికల్ లేదని. మీరే క్యాటలాగయినా ఇవ్వండి, ఏ దేశం నగయినా ఇవ్వండి - దానికి 'డిటో' దించేస్తాడు. నిజంగా దిట్ట. అందుకే 'శివుడు' చాలా బిజీగా వుంటాడు తిరుపతి వెంకన్నలా.

అతని దగ్గర మనమేదయినా వస్తువు చేయించుకోవాలంటే కాలండర్లు చినిగిపోవాల్సిందే. అంత టైము తీసుకుంటాడు. పాపం! అతను కావాలనేం చెయ్యడు. అతనికి అంత పని వుంటుంది. సీనియారిటీ ప్రకారం చేసినా — ఒక్కో వస్తువు సంవత్సరం పడ్తుంది. అయినా అతని బిజీ తగ్గదు. వచ్చేవాళ్ళు వస్తూనే వుంటారు. పని ఇచ్చేవాళ్ళు ఇస్తూనే వుంటారు. విసుర్లు విసిరే వారు విసురుతూనే వుంటారు. కోప్పడే వాళ్ళు కోప్పడుతూనే వుంటారు. విసిగిపోయిన వారు తమ 'సరుకు' తాము చేయించుకోకుండానే తీసుకు పోతూనే వుంటారు.

ఆ రోజు శివుడు చాలా బిజీగా వున్నాడు. చుట్టూ చాలా మంది కష్టమర్లు వున్నారు.

ఒకామె కాసుల పేరు గురించి అడుగుతున్నది.

ఇంకో అలవ చెవుల బుట్టలు అడుగుతోంది.


ఇంకో చిన్నది కాళ్ళకు బంగారు పట్టాలు అడుగుతోంది.

ఇంకో పెద్దతల్లి వడ్డాణం అడుగుతున్నది.

ఇంకో చిన్నమ్మ తన కూతురు కూతురుకు అంటే చిట్టి పొట్టి మనమరాలుకు 'బంగారం సిగ్గు బిళ్ళ' చేయమంటున్నది...

అందరికీ సమాధానాలు చెప్తూనే వున్నాడు. డిజైన్ చూపిస్తూనే వున్నాడు. తన శిష్యులకు పనులు పురమాయిస్తూనే వున్నాడు. తయారయినవి తయారయినట్లు బిల్లులు తయారు చేస్తూనే వున్నాడు. డెలివరీ ఇచ్చేవి ఇస్తూనే వున్నాడు. అంత బిజీమేన్ శివుడు.

శివుడు బంగారం - అతని పని బంగారం - శివునిచే చేయబడ్డ బంగారమే బంగారం - ఇలా అతనికి బోలెడు సర్టిఫికెట్లున్నాయి.




అతను ఆ ఆడ మళయాళంలో చిక్కుకొని పోతుండగా - అతని కొట్టు ముందుకు ఒక 'మారుతీ' కారు మెల్లగా వచ్చి ఆగింది కన్నె పిల్లలా.

కొట్లో వాళ్ళందరూ అటు చూశారు. అందులో నుండి దిగాడు ఆరు అడుగుల పసిమి రంగుల బంగారు బాబు! ఎంత అందంగా వున్నాడు - అనుకున్నాయి ఆడ మనసులు. శివుడు — "ఏదో పెద్ద గిరాకి తగిలిందిరా బాబూ! వచ్చాం! అనుకున్నాడు. శివుడికి పెద్ద బేరం తగిలితే చాలా భయం. కారణం! అతనికి పెండింగ్‌లోనే చాల్గు సంవత్సరాల క్రిందటి వుంటాయి. పాపం — ఈ పెద్ద ఆసామిని ఆ లిస్టులో ఐదో సంవత్సరం కిందకు చేర్చడం బావుండదని బాధపడ్డాడు. సృదూ - మీరే చేయాలంటే ... వెయిట్ చేయకా తప్పదు - ఓ గొప్ప కళాఖండాన్ని తీసుకోకా తప్పదు.

అతను లోపలకు వచ్చాడు.

"శివుడు గారంటే ఎవరూ!" అని అడిగాడు.

శివుడు తలపైకెత్తాడు. నేనే అన్నట్లు.

"మీతో మాట్లాడాలి" అన్నాడతను.

"ఏం పని" అన్నట్లు చూశాడు.

"మీరు బిజీగా వున్నారు కదా! ఓ అరగంట వెయిట్ చేస్తాను కారులో. తర్వాత మాట్లాడదాం" అన్నాడు అతను.

అలాగే అన్నట్లు చూశాడు శివుడు.

అతను పోయి గువ్వపిట్టలా గువ్వ దూరినట్లు ఆ మారుతీలోకి దూరి తలుపు మూసుకున్నాడు. అది ఎయిర్ కండీషన్ చేయించిన కారు. నల్ల అద్దాలున్నాయి. అందులో ఎవరున్నదీ తెలియదు డోర్ వేశాక. కొట్లో ఆడారంతా ఉస్సురుమన్నారు. కరెంటు పోయిందే అని.

శివుడికి మళ్ళీ 'రొద' కాసుల పేరు, చెవుల బుట్టలు, బంగారు పట్టాలు, వడ్డాణం, చిరు తల్లి సిగ్గు బిళ్ళ ... ఇలా ఇలా వరుసగా ఆర్డర్లు ... ఆర్డర్లు...

శివుడు అందర్నీ పంపేసరికి గంటన్నర పట్టింది. శివుడికి లంచ్ టైమయింది. తలుపు వేసేశాడు. అంతలో కొంప మునిగినట్లు అతను మారుతీ లోంచి పాములా బయటకు వచ్చి శివుడు ముందు నిలబడి ... 'మీతో మాట్లాడాలి!" అన్నాడు.

"నిజమే. నాకు లంచ్ టైమైంది. గంట తర్వాత వస్తాను. మీరు భోజనం చేసిరండి" అన్నాడు శివుడు.

"నేను లంచ్ చేసే వచ్చాను. మీరు ఓ పావు గంట టైమిస్తే ..."

"క్షమించండి. నేను వేళకు భోంచేయాలి. మీరసలు ఏం పని మీద వచ్చారు..."

"నేను చాలా దూరం నుండి వచ్చాను. నేనో వస్తువు చేయించుకోవాలి ... అది ఎవర్ని అడిగినా, ఎక్కడ అడిగినా మీ పేరు చెప్పారు ... అందుకని... ఆ కదిలే ... ఐ యామ్ ... ఫ్రమ్..." ఇంగ్లీషులోకి దిగాడు అతను.

"అంతా బాగానే వుంది. ఇంతసేపు వున్నారు కాబట్టి, ఓ గంట ఆగండి. వెంటనే వచ్చేస్తాను. మీరు చెప్పేది జాగ్రత్తగా వినాలన్నా, చేయాలన్నా నేను భోజనం చేసి రావాల్సిందే..." అన్నాడు శివుడు.

శివుడో మొండి చెధవని తెలిసింది అతనికి. వీడితో జాగ్రత్తగా వుంటేనే పని అవుతుందని గ్రహించాడు అతను.

"సరే, మీరు వెళ్ళిరండి. నేను కార్లోనే వుంటాను. మీరు వచ్చిన తర్వాత కనీసం నాకో అరగంట పర్సనల్‌గా టైమిచ్చి, నేను చెప్పింది విని, నేనడిగింది చేయాలి. ఎంత డబ్బయినా పర్వాలేదు.

"సరే..." నని భోజనానికి వెళ్ళాడు శివుడు.

శివుడు భోజనం చేసిన తర్వాత ఓ గంటయినా పడుకోందే మళ్లా పనిలోకి రాడు. మారుతీని మర్చే పోయాడు.

హాయిగా నిద్రపోయాడు.

*   *   *

శివుడు కొట్లోకి వచ్చేసరికి రెండు గంటలు పట్టింది. శివుడు ఇంటి నుంచి వస్తూనే తన కొట్టు ముందున్న మారుతీని చూశాడు. అప్పుడు గుర్తుకు వచ్చింది. 'అయ్యో పాపం! పెద్ద మనిషికి అపాయింట్‌మెంట్ ఇచ్చాను...' అనుకున్నాడు. చాలా బాధపడ్డాడు. ఆ వచ్చిన పెద్దమనిషి పాపం దాదాపు తన కోసం ఐదారు గంటలు అలా ఆ కార్లోనే కూర్చుండి పోయాడంటే ఇదేదో వింతగా వుందనుకొన్నాడు.

వెంటనే గబగబా కొట్టు తెరిచి - కారు దగ్గరకు కుర్రాడ్ని పంపాడు. ఆ కుర్రాడు కారును తట్టి, అతన్ని లేపాడు. అతను ఫ్రంట్ డోర్ నుంచి మన్ను తిన్న పాములా బయటకు వచ్చాడు. అతన్ని చూడంగానే చాలా కృశించిన వాడిలా కన్పించాడు శివుడికి. చాలా పశ్చాత్తాపపడ్డాడు.

రండి సార్! రండి! సార్ ... సార్ ... భోజనం చేయగానే నిద్రపోయాను మీ సంగతి మర్చి. ఏమనుకోకండి. విషయం చెప్పండి. లాగించేద్దాం!" అన్నాడు.

శివుని వుత్సాహం చూసి, ఆ మన్ను తిన్న మహానుభావుడికి మందు కొట్టినంత వుత్సాహం వచ్చింది.

లోపలకి వచ్చాడు. చుట్టూ చూశాడు. అప్పటికి ఇంకా కష్టమర్లు రాలేదు. శివుడు అతని అసిస్టెంట్ శ్రీమన్నారాయణ మాత్రమే వున్నారు.

అతను చాలా అనీజీగా శ్రీమన్నారాయణ వైపు చూశాడు. శివుడు గ్రహించాడు. అతను మాట్లాడబోయే విషయం శ్రీమన్నారాయణ ముందు ఇష్టం లేదు.

అందుకే "నారాయణా! నువ్వు లోపలకు వెళ్ళి ఆ వంకీకి ఎ.డి.లు సెట్ చెయ్యి" అని అన్నాడు.

"ఇక చెప్పండి సార్..." అన్నాడు శివుడు.

శివునికి అతని మీద ఒక విధమైన యిష్టంఏర్పడింది. అతను పట్టువదలని విక్రమార్కుడిలా తన కోసం అంతసేపు వెయిట్ చేయడం చాలా నచ్చింది.

అతను చెప్పడం సాగించాడు.

"నాకో వస్తువు చేసి పెట్టాలి."

"అందుకే కదా మేం వున్నాం..."

"కానీ అది చాలా సీక్రెట్‌గా జరగాలి..."

బంగారం నగలు సీక్రెట్ అనగానే శివుడికి కేసు అర్థమయి పోయింది. చాలామంది అవసరానికి వెండి నగల మీద బంగారం కోటింగ్ వేసి అప్పటికా పబ్బం గడుపుకొని, నిదానంగా వాటి స్థానంలో మళ్ళీ బంగారు నగలు అమరుస్తారు.

అటువంటి కేసేమో అనుకొని "అటువంటివి నేను చేయనండీ" అన్నాడు.

అతను వింతగా చూసి "ఎటువంటివి!" అని అడిగాడు.

"అవే, వెండి వాటి మీద బంగారం కోటింగువి..."

"ఛ!ఛ! మీరు చాలా పొరపాటు పడ్డారు. నాకు మీరో చేస్టిటీ బెల్టు వేయాలన్నాడు ..."

శివుడికి అర్థం కాలేదు.

అంటే ...

అతను అటు ఇటు చూసి ... "అదే ... మొల గొలుసు..." అన్నాడు.

"దానికేం ... బాబు వయస్సు ఎంత ..." అన్నాడు శివుడు.

"మొల గొలుసు అంటే బాబుకు కాదు..."

"మరిపాపకా! సిగ్గు బిళ్ళ కూడా చేద్దాం సార్!"

"అవును - అదీ వెయ్యాలి..." అతను సంతోషంగా అన్నాడు.

"ఇంకేం పాప వయసెంత! చేద్దాం..." అంటూ పెన్నూ, పేపరూ తీసుకొన్నాడు.

"పాప కాదు ... నా శ్రీమతికే ..." అన్నాడు బాంబు పేల్చినట్లు.

ఒక్కసారిగా వులిక్కిపడ్డాడు శివుడు.

అట్లాగే చూస్తుండిపోయాడు వెర్రిపీనుగలా!

అతనే అన్నాడు ... "మీతో పర్సనల్‌గా మాట్లాడదామన్నది అందుకే. నా శ్రీమతికి ఒక బెల్టు చేయాలి. దానికి లాక్ కూడా వుండాలి" అన్నాడు. బరువు దింపుకున్నట్లుగా ఫీలయ్యాడు.

శివుడి బుర్ర పనిచేయడం మానేసింది. పూర్వం ఎక్కడో ఎప్పుడో ఇనప కవచాలు వుండేవి అని విన్నాడు. ఇప్పుడు తనే అటువంటిది చేయబోతున్నాడు. అతనికి థ్రిల్లింగ్‌గానూ వున్నది. అయోమయంగానూ వున్నది. అనుమానంగానూ వున్నది.

"సరే చెప్పండి" అన్నాడు.

అతను చెప్పసాగాడు. "నేను ఇది గత ఆరు నెలలుగా చేయిద్దామని ప్రయత్నిస్తున్నాను. ఎవ్వరూ చేయలేమంటున్నారు. అడగ్గా అడగ్గా మీ పేరు చెప్పారు. కొండంత ఆశతో వచ్చాను.

మీరు ఇది సాధ్యమైనంత త్వరలో చేసి ఇవ్వాలి!"

"ఎందుకంత అర్జంటు!"

"అవన్నీ తరువాత చెప్తాను. దయతో నాకెప్పుడు చేసివ్వగలరో చెప్పండి..."

"కనీసం రెండు నెలలు..."

"అమ్మో..."

"మరి..."

"నాకు పది రోజుల్లో చేసి ఇవ్వాలి. మీకెంత మజూరీ కావాలంటే అంత తీసుకోండి."

"మజూరీ కాదు. దాని పనితనం చాలా ఎక్కువ వుంటుంది."

"అందుకే కదా మీ దగ్గరకు వచ్చింది."

"అయితే మెజర్‌మెంట్స్ తెచ్చారా..." అడిగాడు శివుడు. అతనికే చాలా ఇంట్రస్టుగా వున్నదా సబ్జక్టు.

"ఆ! అంటూ అతను మట్టుకొలత, మధ్య కొలత, మధ్య నుంచి వెనుకకు కొలత అన్నీ ఇచ్చాడు. అతను ఇచ్చిన కాగితం ఆ మెజరుమెంట్స్ చూసుకున్నాడు.

"నేను చేసి ఇస్తాను. షుమారు ఇరవై సవర్లు పడ్తుంది. దీనికి చాలా స్పెషల్ డిజైన్ చేస్తాను. మధ్యలో పెద్ద కెంపు, దాని పైన చిన్న నీలం, చుట్టూ ఎర్ర రాళ్ళు - ఆపైన చుట్టూ తెల్ల రాళ్ళు ఇలా ఆటీన్ షేప్‌లో వుంటుంది..." అంటూ శివుడు డిజైను వేసి చూపించాడు.

అతను తృప్తిగా ఫీలయ్యాడు.

మరి "తాళం!" అన్నాడు.

"తాళం కావాలా?" అన్నాడు.


"ఎస్" అన్నాడు అతను.

"ఓ.కే. తాళం పక్కకి వచ్చేట్లుగా చేస్తాను. తాళం కీ కూడా మొత్తం బంగారంతోనే చేస్తాను" అన్నాడు.

"సరే అన్నాడతను."

"అడ్వాన్స్ ఇస్తారా" అన్నాడు.

మొత్తం ఇస్తానన్నాడు అతను.



"సుమారు అరవై వేలు అవుతుంది. మజూరీ రాళ్ళతో" అన్నాడు శివుడు.

అతను బ్యాగ్ తెరచి పదివేల కట్టలు ఆరు తీసి ముందుంచాడు. శివుడు తెల్లబోయి చూస్తున్నాడు. ఇదేమిటీ! ఇదేం పిచ్చా అని అనుకొంటూ.

"నాకు పది రోజుల్లోనే ఇస్తారు కదూ" అని అడిగాడు మరోమారు.

"తప్పక! ఇప్పుడే పనికి పురమాయిస్తాను. ఈ వర్కులో స్పెషలిస్టు మా శ్రీమన్నారాయణే" అంటూ నారాయణను పిలిచాడు.

నారాయణ వచ్చాడు.

శివుడు నారాయణకు అన్నీ చెప్పాడు. అప్పటికప్పుడు ఇరవై సవర్ల కమ్మీ వరికి పనికి ఇచ్చాడు. వారంలో కావాలని చెప్పాడు. 'కీ' కూడా వొక్కటే ... అని చెప్పాడు. నారాయణ అన్నీ నోట్ చేసుకున్నాడు. అతనికి గమ్మత్తుగా వుంది ఇదంతా. ఇటువంటిది అతనూ ఎప్పుడూ చేయలేదు. అతనూ చాలా వుత్సాహంగా ఇంకొన్ని మార్పులు చేర్పులూ డిజైనులో చేశాడు.

అవి అతనికి చాలా నచ్చాయి. నారాయణ మీద సద్భావం పడింది. ఇంకొన్ని మార్పులు అతనూ చెప్పాడు.

"మా శ్రీమతి కూడా కారులోనే వుంది..." అన్నాడు అతను.

ఆ! ..." అన్నారు వారు అచేతనంగా.

"ఉండండి పిలుస్తాను." అంటూ బయటకు పోయి కారు డోరు తీశాడు. ఆమె దిగింది.

అప్సర!

కాదు...

అప్సరలకు అప్సరస.

ఎంత అందం! నిజంగా ఇతనెంత అదృష్టవంతుడు. మరి ఇతనికి ఇదేం పోగాలం.

ఆమె వచ్చింది. శివుడికి నమస్కారం చేసింది. నారాయణకు నోట మాట రాలేదు. అతనికి కొలతలే మనస్సులో మెదులుతున్నాయి. ఆ బెల్టుతో ఆమె ఎలా వుంటుందో వూహించుకుంటున్నాడు...

ఆమెకు అతను చెప్తున్నాడు "శివుడుగారు పది రోజుల్లో చేసిస్తానంటున్నారు మణీ" అని.

ఆమె సరే నన్నట్లుగా తల వూపింది.

"ఇక మేం సెలవు తీసుకొంటాం" అన్నాడు అతను.

"రశీదు తీసుకోండి" అంటూ రశీదు ఇవ్వబోయాడు.

"అక్కర్లేదండి. నమ్మకం చాలు..." అంటూ ఇద్దరూ బయలుదేరారు. "కనీసం కాఫీ అయినా..." అని మర్యాద చేయబోయాడు శివుడు.

"వద్దండీ! వచ్చి చాలా సేపయింది కదా. ఖచ్చితంగా పది రోజులకు ఇదే టైముకు వస్తా. నన్ను డిజప్పాయింట్ చేయకండి" అని అన్నాడు అతను.

"మీ పేరు ... వూరూ..." శివుడు అడుగుతున్నాడు.

"అవేం అక్కర్లేదు. మీరూ - మీ వస్తువూ కావాలి నాకు" అనేసి ఆమెను తీసుకొని కారు ఎక్కాడు.

ఆమె వస్తానన్నట్లుగా తల వూపింది.

శివుడూ - నారాయణా ఇద్దరూ ఒకేసారి తలలు వూపారు.

* * *

నారాయణ అహోరాత్రులూ కష్టపడ్డట్లుగా వారం రోజుల్లోనే ఆ బెల్టును అత్యంత సుందరంగా చేశాడు. శివుడూ చూశాడు. శెభాష్ శిష్యా అన్నాడు. తాళం, కీ చూశాడు. అది లాక్ సిస్టమ్ సరిగ్గా వుందా లేదా అని

# ఆమె...!

తలుపులూ కిటికీలూ మూసిన గదిలో
మేఘాలు కమ్మిన సిగరెట్ పొగలా
ఆ బస్టాండులో జన సమూహం
ముఖాలమీద చినుకులు రాలిన తడిలా
అందరూ చెమట చెమటగా — అలసటగా — అసహనంగా
బస్టాండు — ఊపిరాడని సొరంగమవుతుంది
అడవిలో చెట్లనీ తీగల్నీ తప్పించుకుంటూ నడిచినట్టు
ఆమె అందరి మధ్యన తిరుగుతున్న గాలి అవుతుంది
శరీరం నిండా పేదరికాన్ని చుట్టుకుని
రెండు అరచేతుల పొత్తిళ్ళు ముందుకు చాచి
ఆ పసివాణ్ణి అందరి కళ్ళ ముందు ఆరవేస్తుంది
సముద్రంలో ముంచి తీసినట్టు
ఆ పసివాడు నూనెతో మెరుస్తుంటాడు

ఆమె — కనబడ్డ ప్రతిపాదం ముందు వినయమవుతుంది
పక్కవాణ్ణి కూడా పట్టించుకోని మానవత్వం
పసివాడు మెలికలు తిరిగి కొట్టుకోవడం చూడదు
ఆమె — ఓపికైే మరో పాషాణం ముందు కన్నీటి బిందువవుతుంది
పసివాడు — అప్పుడప్పుడూ నవ్వుతూ — ఏడుస్తూ
ప్రపంచాన్ని మేల్కొలుపుతుంటాడు
బస్టాండు — నిశ్శబ్ద స్మశాన వాటికవుతుంది
ఆమె — ఓ సిల్కు లాల్చీ ముందు ఆకలై నిలబడుతుంది
తెల్లని లాల్చీ — ఛీత్కారం — అసహ్యం బురదవుతుంది
ఆమె శరీరం మీద ఎత్తు పల్లాల మీద వాడి బూతులు మరకలవుతాయి
ఆమె — దుఃఖ సముద్రమవుతుంది
పొత్తిళ్ళలోని పసివాడు
చిన్నారి పిడికళ్ళతో సముద్రాల్ని బంధిస్తుంటాడు

— ఆశారాజు

ొకటికి నాల్గుసార్లు పరీక్షించాడు. అత్యంత పకడ్బందీగా వున్నదది. శివుడు తృప్తిగా ఫీలయ్యాడు.

నారాయణకు చాలా ఎక్కువ పారితోషికం ఇచ్చాడు శివుడు.

అంత ఎమౌంట్‌ను చూసి నిజంగా నారాయణ తల్లక్రిందులయ్యాడు. ఆరు నెలలకు సరిపోయేంత డబ్బు ఇచ్చాడు శివుడు.

నారాయణ ఆనందానికి అంతే లేదు.

శివుడూ నారాయణ ఆనందం చూసి మురిసిపోయాడు. నారాయణ ఆ వర్కు వారంలో తయారు చేశాడంటే మాటలు కాదు. అది చాలా కష్టమైన పని, గొప్ప నగిషీ పనీ, రాళ్ళ పనీ, ఇంకా లాక్ అండ్ కీ అనేది చాలా కష్టమైన పని. అది ఎంతో డెడికేటెడ్‌గా చేస్తే కానీ జరగని పని. అటువంటి పని — నారాయణ వారం అంటే వారంలో చేశాడంటే నిజంగా గ్రేట్. ఇటువంటి పనివాళ్ళు పది మంది వుంటే చాలు దేశాన్ని కొనవచ్చు ననుకొన్నాడు శివుడు.

అతని కోసం ఎదురు చూడసాగాడు.

శివుని జీవితంలో వస్తువు ముందుగా తయారుచేసి, ఆసామీ కోసం వెయిట్ చేయడం అనేది జీవితంలో అదే మొట్టమొదటి సారి!

ఖచ్చితంగా పదో రోజు అదే టైముకు అతను మారుతీలో వచ్చాడు. శివుడు - వస్తువు చూపించాడు. అతని కనుల్లో అంతులేని తృప్తి. చాలా తృప్తిగా ఫీలయ్యాడు. అదే చెప్పాడు. అప్పుడు నారాయణా అక్కడే వున్నాడు.

"ఇంకెంత ఇవ్వాలి..." అన్నాడు ...

"ఇంకో పది వేలు ఇవ్వండి" అన్నాడు శివుడు...

"అతను పది వేల కట్టలు రెండు ఇచ్చాడు ..."

"ఇంతెందుకు..." అన్నాడు శివుడు దిమ్మెరపోయి.

"నా సంతోషం కోసం ...!! మరి నేను వుంటాను చాలా థాంక్స్ శివుడు గారూ! మీరు నిజంగా జీనియస్ ... నేను అనుకొన్న దానికన్నా బాగా వచ్చింది..." అంటూ ఒకటికి రెండుసార్లు థాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు.

వాన కురిసి పోయినట్లుగా అయింది అతని రాక - పోక.

కథ ఇంతటితో అయిందా!

* * *

లేదు.

నారాయణ శివుడి దగ్గర ఇంకో వారానికే మానేశాడు. ఎందుకు మానేశాడో తెలియదు. చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయాడు. ఇంతటి గురుద్రోహం అతను చేస్తాడని వూహించలేదు శివుడు. వర్కులో ఎన్నో మెళకువలు, చిట్కాలు చెప్పాడు. తన కన్నా గొప్ప వర్కరుని చేశాడు - అతను తనకేం కాకపోయినా!

మరి ఎందుకు నారాయణ వెళ్ళిపోయాడు? తను అతనికి అంత డబ్బు ఇవ్వడం పొరపాటయిందా.

శివుడు బాధపడ్డాడు.

* * *

ఆ రోజు శివుడు చాలా చిరాకులో వున్నాడు. అతని బంధువెవరో పోయాడు. ఇటు కష్టమర్ల గొడవ, అటు పోవాలనే తపన ... ఇంతలో కొట్టు ముందు మారుతీ వచ్చి ఆగింది.

అతను దిగాడు.

అతను చాలా నీరసంగా వున్నాడు. గడ్డం అదీ బాగా పెరిగి వున్నది.

"శివుడు గారూ! మీతో మాట్లాడాలి ..." అన్నాడు.

"పదండి! నేనూ బస్టాండ్ వరకు రావాలి. దార్లో మాట్లాడుకొందాం —" అంటూ కొట్టు కుర్రవాళ్ళకి అప్పచెప్పి అతని వెంట కారెక్కాడు.

అతను కారు గంభీరంగా డ్రైవు చేస్తూ —

"నారాయణ ఏం చేశాడో తెల్సా..." అన్నాడు.

"మీ వస్తువు చేసిన వారానికే వెళ్ళిపోయాడు... అని" ఏం? మీ దగ్గర ఏమైనా బంగారం గింగారం..?

"లేదు — నా అంత్యైన బంగారాన్నే ..."

"అంటే ..."

"నా భార్యను లేవ తీసుకుపోయాడు ..."

"ఆ!"

"అవును. ఇప్పుడు వాళ్ళిద్దరూ బెంగుళూరులో వుంటున్నారు. అది నాకు విడాకుల నోటీసిచ్చింది..."

"దేనికి ... దేనికి ..."

"నాకు జీవితంలో పిల్లలు పుట్టరు, దానికి పిల్లలు కావాలి! నా ద్వారానే పిల్లలు నీకుండాలి అంటాను నేను. కాదు ... అంటుంది అది ... దాన్ని తప్పించే బెల్టు వేశాను ... తను ఎప్పుడు ఏం చేస్తుందో తెలియక ... కానీ అవ్వాల్సిందంతా అయింది..."

శివుడు తెల్లగా చూస్తున్నాడు.

బస్టాండ్ వచ్చింది. డోర్ తీస్తూ "ఇంకెవరయినా ఆలి బెల్టుల కోసం వస్తే - వాళ్ళకి ఒక 'కీ' ఇచ్చి - ఇంకో 'కీ' దొంగతనంగా చేసి వుంచుకొనే పని వాళ్ళను మటుకు మీ దగ్గర వుంచుకోకండి! ఇందులో మీ తప్పేం లేదు కాబట్టి మిమ్మల్ని వదిలిపెడ్తున్నా! కానీ హెచ్చరిస్తున్నాను. ఇటువంటివి చాలా జాగ్రత్తగా చేయాలి! నారాయణ - 'అదీ ... నా చేతిలో నుంచి తప్పించుకొని పోలేరనేది మాత్రం వాస్తవం! వుంటా" అంటూ తలుపు దభేలున మూసి మారుతిని ముందుకురికించాడు.

శివుడికీ ప్రపంచంలోకి రావడటానికి ఇంకా చాలా టైము పద్తుంది. అతను ఎక్కవలసిన బస్సూ లేటే! అదేం ఖర్మో!

◇